



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలులోని జలమండలి కార్యాలయం

మళ్లీ వాయిదా..

- సాగునీటి సంఘాల ఎన్నికలకు బ్రేక్.. - త్వరలో మళ్లీ కొత్త షెడ్యూల్

సాగునీటి సంఘాల ఎన్నికలకు మళ్లీ బ్రేక్ పడింది. ఈ నెల 8 నుంచి ఎన్నికలు జరగాల్సి ఉండగా ఎన్నికల ప్రక్రియ వాయిదా పడింది. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 533 సాగునీటి సంఘాలు ఉన్నాయి. వాటిలో కర్నూలు జిల్లాలో 284 సాగునీటి సంఘాలు, నంద్యాల జిల్లాలో 249 సాగునీటి సంఘాలు ఉన్నాయి. వాటి ఎన్నికలకు మళ్లీ కొత్త షెడ్యూలు ప్రకటించనున్నారు...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి సంఘాల ఎన్నికలు ఈ నెల 8 నుంచి ప్రారంభం కావాల్సి ఉండగా పలు కారణాల వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రక్రియను మళ్లీ వాయిదా వేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 533 సాగునీటి సంఘాలు ఉన్నాయి. వాటిలో కర్నూలు జిల్లాలో 284 సాగునీటి సంఘాలు, నంద్యాల జిల్లాలో 249 సాగునీటి సంఘాలు ఉన్నాయి. కర్నూలు జిల్లాలో కెసి కెనాల్ కింద 2,65,624 ఎకరాల ఆయకట్టు ఉండగా 86 సాగునీటి సంఘాలు ఉన్నాయి. తుంగభద్ర ఎల్‌ఎల్‌సి కింద 1,51,134 ఎకరాల ఆయకట్టు ఉండగా 58 సాగునీటి సంఘాలు, గాజులదిన్నె ప్రాజెక్టు కింద 25,435 ఎకరాల ఆయకట్టు ఉండగా 12 సాగు నీటి సంఘాలు, రాంపురం ఛానల్ కింద 1,378 ఎకరాల ఆయకట్టు ఉండగా ఒక సాగునీటి సంఘం ఉన్నాయి. కర్నూలు మైనర్ ఇరిగేషన్ కింద 21,623 ఎకరాల ఆయకట్టు ఉండగా 47 సాగునీటి సంఘాలు, నంద్యాల మైనర్ ఇరిగేషన్ కింద 29,756 ఎకరాల ఆయకట్టు ఉండగా 08 సాగునీటి సంఘాలు ఉన్నాయి. నంద్యాల జిల్లాలో తెలుగు గంగ ప్రాజెక్టు కింద 18 మండలాల్లో స్థిరీకరించిన 1,31,079 ఎకరాలకు సంబంధించి 47 సాగునీటి వినియోగదారుల సంఘాలు, కెసి కెనాల్ కింద 18 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 1,51,592 ఎకరాలకు సంబంధించి 47 సాగునీటి వినియోగ దారుల సంఘాలు, ఎస్సార్ బీసీ కింద 9 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 1,51,925 ఎకరాలకు సంబంధించి 50 సాగునీటి వినియోగ దారుల సంఘాలు, మైనర్ ఇరిగేషన్ చెరువుల కింద 18 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 43,200 ఎకరాలకు సంబంధించి 105 సాగునీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయి. వాటికి ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా బ్రేక్ పడింది. త్వరలో మళ్లీ కొత్త షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

మూడు దశల్లో ఎన్నికలు...

కొత్త షెడ్యూల్ విడుదల అయిన తరువాత మూడు దశల్లో సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి దశలో సాగు నీటి సంఘాల (డబ్ల్యుయుఎ) ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ సంఘం పరిధిలోని ఆయకట్టు రైతులు ఆరుగురు డైరెక్టర్లను ఎన్నుకుంటారు. రెండో దశలో సాగు నీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ పాలకవర్గాన్ని ఎన్నుకుంటారు. మూడో దశలో ప్రాజెక్టు కమిటీ ఎన్నికలు నిర్వహిస్తారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలోని అధ్యక్షులు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లను ఎన్ను కుంటారు. ఈ ఎన్నికల్లో ఆయా ప్రాజెక్టు ఇంజనీర్లతో పాటు తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, ఆర్‌డిఒ, సబ్ కలెక్టర్లు కీలక భూమిక పోషిస్తారు. ఎన్నికల నిర్వహణ జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో జరుగుతాయి. తొమ్మిదేళ్ల తరువాత సాగు నీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తుండడంతో ఆయకట్టు రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. ప్రాజెక్టులు, కాల్వల నిర్వహణ ఈ కమిటీల ఆధ్వర్యంలోనే కొనసాగుతాయి. పూడికతీత, పంట కాలువల ఆధునికీకరణ, ప్రధాన కాలువల మరమ్మతులు తదితర పనులు రైతుల భాగస్వామ్యంతో నిర్వహిస్తారు.

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి చర్యలు

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో 65వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 31 వేల 69 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.18.96 కోట్ల పెన్షను అందచేస్తున్నామని తెలిపారు. అదే విధంగా అవసరం ఉన్న వారికి ట్రై సైకిళ్లు, హియరింగ్ ఎయిడ్స్ తదితర పరికరాలను కూడా అందచేస్తున్నామన్నారు. నగరంలో నిర్మిస్తున్న వసతి గృహం దాదాపుగా 80 శాతం పూర్తయిందని తెలిపారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 17 బ్యాక్‌లాగ్ పోస్టుల ఖాళీలు గుర్తించామన్నారు, డిఎస్సీకి సంబంధించి కోచింగ్ సెంటర్ల తో మాట్లాడి ఉచితంగా కోచింగ్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకట శేషాద్రి మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నా లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 ఫిర్యాదు చేస్తే ఉచితంగా న్యాయ సేవలు అందజేస్తామని వివరించారు. విభిన్న ప్రతిభావంతుల్లో ఉత్తమ సేవలు అందజేసిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శాలువా తో సత్కరించారు. కార్యక్రమంలో సిపిఒ హిమ ప్రభాకర్‌రాజు, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి రయీస్ ఫాతిమా, డిఆర్‌డిఎ ఇంఛార్జీ పిడి నాగ శివలీల, డిఎస్ఒ రాజా రఘువీర్, విభిన్న ప్రతిభావంతుల అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాతృ మరణాలు తగ్గించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో మాతృ మరణాలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సిహెచ్‌సి లలో గర్భిణులకు క్రిటికల్ కేసుల్లో తప్పని సరిగా రాత్రి ఏ సమయమైనా మెడికల్ ఆఫీసర్ ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఆదోని ఎంసిహెచ్ లో ఆపరేషన్ థియేటర్ చాలా చిన్నగా ఉందన్నారు. రెనోవేట్ చేసేందుకు ఒక డిఒ లేఖను సిద్ధం చేయాలని డిసిహెచ్‌ఎస్‌ను ఆదేశించారు. కర్నూలులోని హాస్పిటల్ డాక్టర్లు సమావేశానికి హాజరు కాకపోవడంతో నోటీసు జారీ చేయాలని డిఎంహెచ్‌ఒను ఆదేశించారు. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఎంహెచ్‌ఒ డాక్టర్ భాస్కర్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ మాధవి, ఎంఎల్‌హెచ్‌పి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ తమ్ముళ్లకు స్థానం దక్కేనా..?

నామినేటెడ్ పదవుల కేటాయింపుల్లో జాప్యం

ప్రకటించడంలో అధిష్టానం మీనమేషాలు

తుది జాబితాలోనైనా వారి స్థానం పదిలమేనా

సీనియర్లను వేధిస్తున్న ఆందోళన

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

తెలుగుదేశం పార్టీకోసం జీవితాలను త్యాగం చేసిన తమ నాయకులకు నేటికీ తగిన గౌరవం దక్కకపోవడం పట్ల క్యాడర్‌లో అసంతృప్తి ఎగిసిపడుతోంది. పార్టీకి, దాని ప్రతిష్టకు భంగం కలుగకూడదన్న కారణంతో నాయకులు క్యాడర్‌కు సర్ది చెబుకుంటు వస్తున్నట్లు తెలుస్తోంది. ఐదేళ్లుగా కష్టాలను దిగమింగిన టిడిపి తమ్ముళ్లకు ఎన్నికల్లో సాధించిన విజయంతో అటు క్యాడర్‌లోనూ ఇటు నాయకుల్లోనూ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. జిల్లాలో పార్టీ భారీ విజయంతో అన్ని స్థానాల్లో గెలుపొందిన వారి సంగతి అటుంచితే నియోజక వర్గ స్థానాల్లో సీటును త్యాగం చేసిన వారి పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. త్యాగం సంగతి అటుంచితే చివరికి ఓటమికి వారే కారణమంటూ నిందలను కూడా వారే భరించాల్సి వచ్చింది. పార్టీనే నమ్ముకుని పని చేస్తూ వచ్చిన ఆదోని సీనియర్ నాయకులు, మంత్రాలయం నియోజక వర్గ నాయకుడు ఇదే పరిస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చింది. కోడుమూరు నియోజక వర్గానికి చెందిన మరో సీనియర్ నాయకులు దశాబ్దాల కాలంగా ఆ నియోజక వర్గాన్ని శాసించే పరిస్థితి ఉన్నా ఆ నేతకూ తగిన గౌరవం ఏమాత్రం దక్కడం లేదన్న విమర్శ బలంగా వినిపిస్తోంది.

నామినేటెడ్ పదవుల్లో నైనా అవకాశం దక్కేనా?

పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు అధికార పదవుల్లో అవకాశం కల్పించలేని తరుణంలో వారి కష్టాన్ని గుర్తిస్తూ వారి వారి కష్టానికి అనుగుణంగా పరోక్ష పద్ధతిలో నామినేటెడ్ పదవులను పార్టీ అధిష్టానం కట్టబెడు తోంది. జిల్లాలో ఇప్పటికే మూడు దఫాలుగా నామినేటెడ్ పదవుల జాబితాను పార్టీ అధిష్టానం విడుదల చేసింది. విడుదలైన ఈ జాబితాల్లో తమ పేర్లు ముందువరుసలోనే ఉంటాయని సీనియర్ నాయకులు కొందరు ఆశించారు. వారికి ఈ జాబితాల్లో చుక్కెదురైంది. చివరిగా విడదల కానున్న జాబితాలోనైనా స్థానం ఉంటుందో లేదోనన్న ఆందోళన వారిని తీవ్రంగా వేధిస్తోంది.

తగిన ఫలితం దక్కేనా?

ఆదోని సీనియర్ నేత పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిరామారావుతోనూ విశ్వాసంగా ఉంటూ పార్టీ అభివృద్ధికోసం పని చేశారు. మీనాక్షి నాయుడు. నాటి నుంచి నేటి వరకు పార్టీని అంటి పెట్టుకుని మూడు మార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. కూటమి అలయెన్స్‌లో బిజెపికి ఆదోని నియోజక వర్గం కేటాయించడంతో ఆ స్థానానికి ఆయన త్యాగం చేయాల్సి వచ్చింది. ఈనేపథ్యంలో ఆయనకు నామినేటెడ్ పదవుల్లో తగిన గౌరవం కల్పిస్తామని చెప్పడంతో ఆ నియోజక వర్గ ఎమ్మెల్యే సీటును వదులుకున్నారు. నామరూపాలు లేని బిజెపి అక్కడ గెలిచిందంటే అందుకు టిడిపి సంపూర్ణ సహకారమే కారణం అనడంలో ఎలాంటి సందేహమూ లేదు. మీనాక్షి నాయుడుకు ఇప్పటికీ ఎలాంటి నామినేటెడ్ పదవి దక్కక పోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. స్థానిక టిడిపి నాయకుల్లో తీవ్ర అసంతృప్తి పెల్లుబుకుతోంది. దీనికి ఇటీవల క్యాడర్ నిరసనలే సాక్ష్యం.

మంత్రాలయం నియోజక వర్గంలో రెండు పర్యాయాలుగా పార్టీ ఎన్ని కష్టాల్లో ఉన్నా వాటిని అన్నింటినీ ఒంటి చేత్తో ఎదుర్కొంటూ స్థానిక కార్యకర్తలకు అండగా ఉంటూ వస్తున్న నాయకుడు పాలకుర్తి తిక్కారెడ్డి. ఆయన వైసిపి నుంచి ప్రత్యక్ష దాడులను సైతం ఎదురించి నిలబడ్డారు. ఏకంగా ఆయనపై శత్రువర్గాల నుంచి కాల్పులు కూడా జరిగిన సంగతి తెలిసిందే. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి క్యాడర్‌కు భరోసా ఇస్తూ కష్టకాలంలోనూ పార్టీని నిలబెట్టుకుంటూ వచ్చారు. ఇక్కడ పార్టీ ఆదేశాల మేరకు తన ఎమ్మెల్యే సీటును వదులుకోవాల్సి వచ్చింది. పార్టీ కోసం పని చేసినా ఆయనకు నిందలు మాత్రం తప్పలేదు. ఏదిఏమైనా ఇప్పటికీ ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలను బుజాలపై వేసుకుని ఎన్ని విభేధాలు పార్టీలో ఉన్నా క్యాడర్‌ను నాయకులను సంఘటితం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇప్పటికీ ఆయనకు ఎలాంటి అధికార పదవి దక్కక పోవడం పట్ల క్యాడర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తుంది.



మీనాక్షి నాయుడు తిక్కారెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి అరుణమ్మ

కోడుమూరు నియోజక వర్గంలో సీనియర్ నేతగా డి.విష్ణువర్ధన్‌రెడ్డి తిరుగులేని నాయకునిగా పేరుగాంచారు. ఆ నియోజక వర్గంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. జిల్లాలో ఎన్నడూ టిడిపికి విజయం దక్కిన సందర్భాలు చాలా అరుదుగానే ఉన్నాయి. మూడు దశాబ్దాల కాలంలో టిడిపి జెండాను నియోజక వర్గంలో రెపరెప లాడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో సర్పంచులు, ఎంపిటిసి స్థానాలను దక్కించుకున్నారు. బాధ్యత తీసుకుని ఎమ్మెల్యే, ఎంపి స్థానాన్ని గెలిపించుకోవడంలో తన శక్తి వంచనలేకుండా కృషి చేశారు. పార్టీలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అందులో భాగంగా నామినేటెడ్ పదవుల్లో తనకు అవకాశం అధిష్టానం ఇస్తుందని బలంగా ఆశిస్తున్నారు.

మహిళా విభాగంలో పార్టీ తొలినాటి నుంచి పార్టీకి అంటిపెట్టుకుని పనిచేస్తున్న నాయకురాలుగా అరుణమ్మ ఉన్నారు. ఈమె పార్టీ మహిళా విభాగం తొలి సమకాలీన అధ్యక్షురాలుగా పనిచేశారు. సారా వ్యతిరేకంగా పోరాడారు. డ్వాక్రా మహిళల చైతన్యాన్ని నింపారు. అనేక విద్యార్థి ఉద్యమాల్లో పోరాటాల్లోనూ తన వంతు పాత్రను పోషించారు. పార్టీలో ఎలాంటి సమస్యలు ఎదురైనా క్యాడర్ మధ్య సమన్వయం కల్పించడంలోనూ పార్టీ నాయకులకు తన సలహాలు, సూచనలను అందిస్తూ పార్టీ ఐక్యతకు కృషి చేశారు. అంతే కాకుండా పార్టీలో సేవలను గుర్తించి అమెరికాకు చెందిన కింగ్స్ యూనివర్సిటీ ప్రత్యేక గుర్తింపునిస్తూ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. రిసోర్స్ పర్సన్‌గా ఆమె క్యాడర్‌లో ఉత్తేజాన్ని నింపుతూ ఎన్నో అంశాలపై తన ప్రసంగాల ద్వారా క్యాడర్‌ను చైతన్య పరిచారు. ప్రత్యేకంగా తనకు అనారోగ్య సమస్య ఎదురైనా లెక్కచేయకుండా పార్టీ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఆమె నామినేటెడ్ మహిళా కమిషన్ లేదా ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఈనేపథ్యంలో సీనియర్ నాయకుల పట్ల అధిష్టానం ఎలాంటి వైఖరిని అవలంభించనుందో వేచిచూడాల్సిందే.

విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్


ఆర్‌యు ఇన్‌ఛార్జి విసి ఎన్‌టికె నాయక్

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ కల్పిస్తామని రాయలసీమ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి విసి ఎన్‌టికె. నాయక్ అన్నారు. మంగళవారం రాయలసీమ వర్సిటీలో కెరియర్ గైడెన్స్ , ప్లేస్మెంట్ సెల్ కేంద్రాన్ని వైస్ ఛాన్సలర్ , రిజిస్ట్రార్ విజయ్ కుమార్ నాయుడుతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు వెంటనే పలు ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు పొందేలా ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాల కల్పనపై శిక్షణ ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు సంబంధిత కంపెనీ ప్రతినిధులతో సమన్వయం చేసుకొని ప్లేస్మెంట్ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ జి రామకృష్ణ ఇతర అధ్యాపకులు ఉన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

హాస్టల్లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని వార్డెన్ డిప్యూటీ వార్డెన్లను వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎన్‌టికె నాయక్ ఆదేశించారు. ఈ మేరకు వర్సిటీలోని సమావేశ భవనంలో హాస్టల్ విభాగం వార్డెన్ డిప్యూటీ వార్డెన్ ఇతర సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. విద్యార్థినిల హాస్టల్ వద్ద మరింత పటిష్టమైన నిఘా పెట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని పెట్టాలని ఆదేశించారు.



డిటిసికి వినతిపత్రం అందజేస్తున్న ఆటో కార్మికులు

ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి


ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఆటో, మోటార్ వర్కర్స్ కార్మికులకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని రక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు యు.సుంకన్న అన్నారు. ఈ మేరకు మంగళవారం డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వారి కార్యాలయంలో డిటిసి ఎస్.శాంతకుమారిని కలిసి వినతి పత్రం అందజేశారు. గత ఎన్నికల్లో నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఆటో మోటార్ వర్కర్స్ కార్మికులకు వాహన మిత్ర తరహాలో ఏడాదికి రూ.15వేల ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తయిన ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. వెంటనే అమలు చేయని పక్షంలో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షులు నాగ శేషులు, నాయకులు వెంకటేష్, మధు, రంగప్ప, మద్దిలేటి, రామకృష్ణ పాల్గొన్నారు.

ఏకాగ్రత, దృఢత్వం విజయసోపానం

బాస్కెట్ బాల్ క్రీడాకారులకు డాక్టర్ శంకర్‌శర్మ సూచన

ప్రజాశక్తి-కర్నూలు జిల్లా పరిషత్ : బాస్కెట్ బాల్ క్రీడాకారులు శారీరకంగా ధృడంగా ఉండి ఏకాగ్రతతో జట్టు సభ్యులందరు కలిసికట్టుగా ఆడితేనే ఆటలో విజయం చేకురుతుంతని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ సూచించారు. కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయికి ఎంపికయిన క్రీడాకారులకు డాక్టర్‌శంకర్‌శర్మ మంగళవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు ఈనెల 7,8,9,10 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా మాటేరులో జరగనున్నాయని, ఈపోటీల్లో పాల్గొనేందుకు కర్నూలు జిల్లా నుంచి ఎంపికయిన క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని పౌష్టికాహారం అందించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ బాస్కెట్ బాల్‌కు అమెరికా, ఆస్ట్రేలియా, రష్యా, యూకే లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఎంతో గుర్తింపు ఉందన్నారు. భారత దేశంలో కూడా బాస్కెట్‌బాల్‌కు మంచి జట్టు ఏర్పడితే ప్రపంచస్థాయిలో గుర్తింపు వస్తుందని అన్నారు. బాస్కెట్ బాల్ క్రీడాకారులు ధ్యానం, యోగా, వ్యాయామం, ప్రాణాయామంతో పాటు మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో కర్నూలు జట్టు విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. సందీప్, బాస్కెట్‌బాల్ సంఘం ప్రతినిధి దాదాబాష, వ్యాయామ ఉపాధ్యా యులు కొండేపోగు చిన్న సుంకన్న ముస్తిహీర్, ప్రతాప్, వలి, వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు మహబూబ్ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు రాజశేఖర్ శ్రీనివాసులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డాక్టర్ శంకర్‌శర్మ

క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలివ్వాలి

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగప్రసాద్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించడం వలన వ్యాధులను అరికట్టవచ్చని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగప్రసాద్ అన్నారు. మంగళవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని క్లినికల్ లెక్చరర్ గ్యాలరీలో వ్యాధినిరోధక టీకాలపై పట్టణ /ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న క్షేత్ర స్థాయి పర్యవేక్షకులకు సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలపై శిక్షణ నిర్వహించారు. వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగప్రసాద్ మాట్లాడుతూ పుట్టినబిడ్డ నుంచి షెడ్యూల్ ప్రకారం టీకాలు ఇవ్వడం వలన పోలియో, కంఠసర్పి, క్షయ, కామెర్లు, కోరింతదగ్గు, ధనుర్వాతం, నిమోనియా వంటి జబ్బులు రాకుండా నియంత్రించవచ్చునని తెలిపారు. సర్వేలియన్స్ అధికారి డాక్టర్ వరుణ్ ధర్మన్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని పిల్లల పేర్లు,వారికిచ్చే టీకాల వివరాలను ఖచ్చితంగా పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు వ్యాక్సిన్ వేసే విధానం, ఆ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. నివేదికలను ఎలా తయారు చేయాలి, ఆరోగ్య కేంద్ర స్థాయిలో ప్రణాళికలు ఎలా రూపొందించుకోవలనే అంశాలపై పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఆర్‌బిఎస్‌కె సమన్వయకర్త హేమలత న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి, క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు ఆరోగ్య,విద్యా బోధకులు పద్మావతి, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ నాగప్రసాద్

సమీక్షలకే ప్రాధాన్యత ...!

-సమస్యల పరిష్కారమెప్పుడు...?
-అయిన వారికి ఆకుల్లో..కాని వారికి కంచాల్లో...
-కమిషనర్ వ్యవహారం పై అసంతృప్తి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : ప్రతి రోజు సమీక్షలకు ప్రాధాన్యత ఇస్తూ సమస్యల పరిష్కారంపై అంతగా దృష్టి సారించడం లేదని, నిధుల మంజూరులో 'అయిన వారికి ఆకుల్లో..కాని వారికి కంచాల్లో...' అన్న చందాన కర్నూలు నగర పాలక సంస్థ కమిషన్ వ్యవహారం ఉందని సిబ్బందిలో, మున్సిపల్ కాంట్రాక్టర్లలో చర్చ నడుస్తోంది. కర్నూలు నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రతిరోజు వీడియో కాన్ఫరెన్స్‌లు, మీటింగుల పేరుతో సమయం వృథా చేస్తున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది. రాత్రి9 గంటల వరకు మీటింగులు పెట్టడం వల్ల మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా చిన్నపిల్లల తల్లులు, మహిళలు ఉన్నతాధికారులకు చెప్పుకోలేక నరక యాతనలు పడుతున్నట్లు సమాచారం. నగరాభివృద్ధిలో భాగంగా రోడ్లు, మురుగు కాలువలు, కల్వర్టులు లాంటివి నిర్మించి వాటి కొలతలు వేయించి బిల్లులు చేయించి దాదాపు సంవత్సరం కావస్తున్నా అందుకు సంబంధించిన బిల్లులపై సంతకాలు చేసి సిఎఫ్‌ఎంఎస్‌లో వేయకుండా పెండింగు పెట్టడం వల్ల కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్లలో అధికార పార్టీకి చెందిన వారికి మాత్రం జనరల్ ఫండ్ కింద బిల్లులు చేసి చెక్కులు రాస్తున్నట్లు సమాచారం. ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన వారు పనులు చేసి చెప్పులు అడిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా బిల్లులు చేయడం లేదంటున్నారు. వారికి చెక్కులు రావడంలేదని కొందరు కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరంలో అభివృద్ధి పనులు చేసిన వారందరిని ఒకే విధంగా చూసి ప్రాధాన్యత క్రమంలో ఎవరు ముందు పని చేసి ఉంటే వారి బిల్లులుముందు చేసి పంపించినట్లయితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని కాంట్రాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థలో కమిషనర్ అధికారపార్టీ కాంట్రాక్టర్లకు ఒకరకంగా, కాని వారికి మరో రకంగా సవతితల్లిప్రేమ చూపుతున్నారని చర్చించుకుంటున్నారు. నిధులు మంజూరు చేయకుండా ఆపడం ఒక ఎత్తైతే, బిల్లులపై సంతకాలు చేయకుండా పక్కన పెట్టడం మరో ఎత్తు. కమిషనర్ పైసమస్యలను దృష్టిలో పెట్టుకుని అందరినీ సమదృష్టితో చూడాలని కోరుతున్నారు. వెంటనే బిల్లులకు సంబంధించిన దస్త్రాలపై సంతకాలు చేసి సిఎఫ్‌ఎంఎస్‌లో పడేయాలని కోరుతున్నారు. మీటింగులు రాత్రికి తొమ్మిది వరకు కాకుండా సాయంత్రం ఏడు లోపల ముగించేలాగా చూడాలని, వారంలో ఒక రోజూ సమీక్ష నిర్వహించాలని కిందిస్థాయి సిబ్బంది, అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ నేత మమతా నాగిరెడ్డి

'ఉపాధి' కల్పనలో కేంద్ర ప్రభుత్వం విఫలం

యువజన కాంగ్రెస్ నేతలు


ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలమైందని జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి మమతా నాగిరెడ్డి, యువజన కాంగ్రెస్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు విమర్శించారు. మంగళవారం కర్నూలు డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతకు అన్యాయం జరిగిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి రైతన్నలను అప్పుల పాలు చేసిన ఘనత బిజెపికే దక్కిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పరిశ్రమలను సంస్థలను ప్రవేట్ పరం చేస్తూ ఆదాని, అంబానీ కుటుంబాలకు ఊడిగం చేస్తుందన్నారు. విద్యుత్ ఒప్పందంలో రూ.వేలకోట్ల మోసం చేసిన ఆదానిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. అనంతరం డిసిసి అధ్యక్షులు మురళీకష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలానీబాష, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు ఎం.ఖాసిం వలి, బి .క్రాంతి నాయుడు, యు.లక్ష్మీనారాయణ, జి.రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనవరి 15 నాటికి పనులు పూర్తి

ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ మహేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



వచ్చేనెల 15 నాటికి రోడ్ల మరమ్మతు పనులు పూర్తి చేస్తామని ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్లు గుంతలు ఏర్పడ్డాయని, రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లాకు రోడ్ల గుంతలు పూడ్చేందుకు రూ.20.55 కోట్ల నిధులు విడుదల చేసిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 15 నాటికి రోడ్లకు పడిన గుంతలన్నీ పూడ్చాలని ఆదేశించామని ఎస్‌ఇ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ఇప్పటిదాకా 30 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. బ్రిడ్జీల నిర్మాణం కోసం రూ.30 కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. అందుకు సంబంధించిన డిపిఆర్ సిద్ధం చేశామని, ప్రభుత్వం నుండి రోడ్లు, భవనాలకు నిధులు మంజూరు అయిన వెంటనే పాడైపోయిన రోడ్లు, భవనాల పనులు కూడా ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు.

మూన్నాళ్ల ముచ్చటగా మద్యం దుకాణం

-నాగులదిన్నె దుకాణం మూతకు టిడిపి నేతలే కారణమా?
-మూడు పువ్వులు ఆరుకాయలుగా బెల్ట్ షాపుల వ్యాపారం
-టిడిని నేతల కనుసన్నల్లోనే బెల్టుషాపులు

ప్రజాశక్తి- నందవరం

నందవరం మండలం నాగలదిన్నె గ్రామంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణం మున్నాళ్ళ ముచ్చటగా ముగిసింది. కూటమి ప్రభుత్వం నిర్వహించిన మద్యం పాలసీలో భాగంగా మద్యం దుకాణాన్ని దక్కించుకున్న యజమాని నందవరంలో కాకుండా నాగలదిన్నెలో షాపును ఏర్పాటు చేశారు. ఆ మద్యం దుకాణం ఏర్పడినప్పటి నుంచి వారంలో మూడు రోజులు కూడా సక్రమంగా తెరుచుకునేది కాదు. ప్రస్తుతం ఇప్పుడు నాగులదిన్నెలో మద్యం దుకాణాన్ని మూసేశారు. నాగలదిన్నె గ్రామ మద్యం ప్రియులు మద్యం దుకాణం బంద్ కావడం వల్ల అసహనానికి గురి అయ్యారు. గ్రామానికి మద్యం దుకాణం వచ్చినట్టే వచ్చి పోవడం వలన, బెల్టు షాపుల్లో అధిక ధరలకు మద్యాన్ని కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని మధ్యం ప్రియులు బాధను వ్యక్తం చేశారు.

మద్యం దుకాణం బంద్ టిడిపి నాయకులే కారణమా?

నాగలదిన్నెలో మద్యం దుకాణం బంద్ కావడానికి కొంతమంది టిడిపి నాయకులే కారణమని,వాళ్ల వేధింపుల వల్లే వైన్ షాపును మూతపడిందని ప్రజల్లో చర్చనీయాంశమైంది. టిడిపి నాయకుల వల్లే మద్యం దుకాణం దివాలా తీసిందని, ఆర్థికంగా ఇబ్బందికి గురి చేశారని అందువల్లనే మూసివేసి నందవరంలో ఏర్పాటు చేస్తున్నారని అంటున్నారు.

మూడు పువ్వులు ఆరుకాయలుగా బెల్ట్ షాపులు

మండలంలో బెల్ట్ షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. బెల్ట్ షాపులను నివారించడంలో అధికారులు చేతలెత్తేశారు.



నందవరం మండలం నాగులదిన్నె మద్యం దుకాణం

పచ్చని గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది. చాలాచోట్ల బెల్ట్ షాపులను టిడిపి నాయకులే నిర్వహించడం విశేషం. నందవరం గ్రామంలో కర్ణాటక మద్యం అమ్మకాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వారి ఒక రోజు ఆదాయం రూ.8వేలపైగానే ఉంటుందని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. ప్రజల ధనాన్ని జలగళ్లా పీల్చుకుతింటున్న బెల్ట్ దుకాణాల నిర్వాహకులపైన అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుందని అనుకుంటున్నారు.

బెల్ట్ షాపుల నిర్వహణకు టిడిపి నేతలు ముడుపుల ఇవ్వాల్సిందేనా?

మండలంలోని పలు గ్రామాలలో బెల్ట్‌షాపులు నిర్వహించాలంటే కొంతమంది టిడిపి నాయకులకు ముడుపులు చెల్లించాల్సిందే అన్న వాదన వినిపిస్తుంది. ముడుపులు చెల్లిస్తేనే ఆ వ్యక్తి వ్యాపారం సజావుగా సాగుతుంది. లేదంటే పోలీసులకు సమాచారాన్ని అందించి వారిని పోలీసులకు పట్టిస్తారు..

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

- డిఎస్‌పి ఉపేంద్ర బాబు -ఎమ్మిగనూరు పట్టణంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్
- 8 ద్విచక్రవాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

శాంతిభద్రతకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని డిఎస్‌పి ఉపేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పోలీసులు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పోలీసులు 6 బృందాలుగా ఏర్పడి తెల్లవారుజామున పట్టణంలోని శక్తినగర్, ఎన్టీఆర్ బిల్డింగ్స్, శాంతినగర్ , శివన్ననగర్, వెంకటపురం, లక్ష్మీపేటలలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ దాడులలో సరైన రికార్డులు లేని, నంబర్ ప్లేట్ లేని 8 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని



సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలతో పోలీస్ సిబ్బంది

పోలీసు అధికారులు హెచ్చరించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఎమ్మిగనూరు సబ్ డివిజన్ సిఐలు శ్రీనివాసులు, రామంజులు, మంజునాథ్, ఎస్సైలు, 50 మంది పోలీసులు పాల్గొన్నారు.

వికలాంగులను కించపరచడం చట్టరిత్యా నేరం

ప్రజాశక్తి-క్రిష్ణగిరి

వికలాంగులను కిందచపరచడం చట్టరిత్యా నేరమని డోన్ సీనియర్ సివిల్ జడ్జి తంగమణి అన్నారు. క్రిష్ణగిరి మండల కేంద్రం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సమీపంలో సెక్రెడ్ స్వచ్ఛంద సంస్థ, ప్రగతి మార్గదర్శి మండల వికలాంగుల సమాఖ్యల ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వికలాంగులు గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. సభాకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డోన్ సీనియర్ సివిల్ జడ్జ్ తంగమణి మాట్లాడుతూ 2016 దివ్యాంగుల హక్కుల చట్టం సెక్షన్ 92 ప్రకారం వికలాంగులను ఎవరైనా కించపరిచినట్లయితే వారికి ఆరు నెలల నుండి ఐదు సంవత్సరాల కారాగార శిక్ష, జరిమానా ఉంటుందని, వికలాంగులపట్ల వివక్ష చూపరాదని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఉచిత న్యాయ సేవలు అందించడానికి న్యాయ సేవ సాధికార సంస్థ ఉందని తెలిపారు.



జస్టిస్ తంగమణిని సన్మానిస్తున్న ఎంపిడిఒ మోహన్‌కుమార్

ఎంపిడిఒ మోహన్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన వికలాంగులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. టిడిపి కర్నూల్ పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి నబిసాహెబ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కెఇ.శ్యాంకుమార్ సహకారంతో అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. టిడిపి అధ్యక్షులు మద్రి శ్రీరాములు, సెక్రెడ్ డైరెక్టర్ తిప్పన్న మాట్లాడారు. వెలుగు ఎపిఎం మహేష్ టిడిపి మండల కార్యదర్శి గురు స్వామి, తెలుగు యువత అధ్యక్షుడు రఫీ కర్లకుంట రామకృష్ణ టిడిపి పోతిగల్లు సోమ లింగన్న గౌడ్ , సెక్రెడ్ సిబ్బంది శివశంకర్, వీరేశమ్మ, ఎపిజిబి డోన్ క్యాషియర్ మంగమ్మ, ప్రగతి, మార్గదర్శి మండల వికలాంగుల సమాఖ్యల అధ్యక్షుడు రాజేంద్ర, రామగిడ్డయ్య, ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, కార్యదర్శులు మహేశ్వరి , శ్రీరాములు, సువర్ణ కోశాధికారి హనుమంతు పాల్గొన్నారు.

అపార్ వంద శాతం పూర్తి చేయాలి

ప్రజాశక్తి- ఆదోని

డివిజన్‌లో ఆటోమేటిక్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రే (అపార్) వంద శాతం పూర్తి కావాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అపార్ తక్కువ శాతం నమోదైన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అపార్ తక్కువ శాతం నమోదు కావటానికి గల కారణాలు గూర్చి ఆరా తీశారు. ఎక్కువగా రిజెక్షన్ ఉన్నాయన్నారు. రిజెక్షన్‌లో పేరు, వయసు, జెండర్ తప్పులును ఉన్న వాటిని ఉపాధ్యాయులు, గ్రామంలో ఉండే పంచాయతీ కార్యదర్శి నివృత్తి చేసుకొని సరి చేయాలన్నారు. ఆధార్ అప్డేషన్ సంబంధించి ముందుగా స్కూల్‌ను మ్యాపింగ్ చేసుకొని, ఆధార్ అప్డేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి అపార్ నమోదు చేయటానికి ప్రత్యేక చర్యలు తీసుకోని వంద శాతం అపార్ నమోదు కృషి చేయాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆదోని మండల విద్యాధికారి రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాసులు, ఎమ్మిగనూరు మండల విద్యాధికారి ఆంజనేయులు ఉన్నారు.



గాజులదిన్నె కాలువలకు నీరు విడుదల

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలోని గాజులదిన్నె ప్రాజెక్టు కాలువలకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి మంగళవారం సాగునీటిని విడుదల చేశారు. కుడి కాలువకు 25 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 30 క్యూసెక్కుల చొప్పున నీటిని ప్రాజెక్టు డిఇ విజయ కుమార్, ఎఇ చిన్న అలీతో కలిసి విడుదల చేశారు. గత ప్రభుత్వంలో సాగు నీరు ఇస్తారా లేదా ఇస్తే ఎన్ని రోజులు ఇస్తారో తెలియక రైతులు ఇబ్బంది పడే వారని ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా తమ కూటమి ప్రభుత్వ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందిస్తామని అన్నారు. వచ్చే వేసవిలోతాగు సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటినుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో సీఎం డిప్యూటీ సీఎం సహకారంతో తిరిగి ఈ ప్రాజెక్టుకు జీవం పోస్తామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 40 వేల ఎకరాలకు సాగునీటితో సస్యశ్యామల మవుతుందన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆర్డీఎస్ రైట్ కెనాల్ గుండ్రేవుల ప్రాజెక్టుపై తాను మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విజన్ డాక్యుమెంట్ లో ఈ రెండు ప్రాజెక్టులను ప్రస్తావించారని అన్నారు. దీనిపై వారికి ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజల తరపున కతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆయన వేముగోడు గ్రామంలో వీధి వీధి పర్యటించి గ్రామ సమస్యలపై ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. తహశీల్దార్ కుమారస్వామి, ఎంపిడిఒ మణి మంజరి, పిఆర్ డిఇ చంద్రశేఖర్, ఎఇలు శంకర్, శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ షేక్షావలి, టిడిపి నాయకులు నజీర్ సాహెబ్, హనుమంతు, నాగన్న, బేతలబడేసాహెబ్,రామాంజనేయులు పాల్గొన్నారు.



గాజులదిన్నె కాలువలకు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బీవి

సాగునీటి సంఘాల ఎన్నికలలోపోటీ చేస్తాం

- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి

సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధపడటంతో సాగునీటి సంఘాల ఎన్నికలలో పోటీ చేసి సత్తా చాటాలని ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో ఎమ్మెల్యే స్వగృహంలో వైసిపి కన్వీనర్ జూటూరు మారయ్య అధ్యక్షతన సాగునీటి సంఘాలలో సభ్యత్వం ఉన్న రైతులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి సంఘాలలో సభ్యత్వం ఉన్న రైతులందరూ కూడా ప్రత్యేక చొరవ తీసుకొని అందరినీ కలుపుకొని గెలుపు సాధించు కోవాలన్నారు. వేదవతి, నగరడోనా రిజర్వాయరుకు కూటమి ప్రభుత్వం బడ్జెట్లో చిల్లి గవ్వ కూడా కేటాయించకపోవడం శోచనీ యమన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేశారన్నారు. హలహర్వి వైస్ ఎంపీపీ నాగేష్, జనార్దన్ నాయుడు, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, ఓబులేసు,ఏరూరు మహేష్, మోహన్, మల్లికార్జున పల్లి సర్పంచ్ రవి, శ్రీనివాసులు రామదుర్గం కృష్ణ, రామాంజ నేయలు, లింగన్న, పల్లి రామాంజ నేయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరూపాక్షి

6న ఆలూరులో జాబ్ మేళా

ప్రజాశక్తి - ఆలూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 6న ఉదయం 10గంటలకు జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్.ఆనంద్ రాజ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ వి.రమాదేవి మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో అమర రాజా గ్రూప్స్, నవ భారత్ ఫర్టిలైజర్స్ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ, చదివి 18-35 సంవత్సరాల లోపు వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 నుండి 15 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలతో హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కోసం 9010003132 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.



ఉరుకుంద ఈరన్న స్వామి ఉండీ కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

ఉరుకుంద ఈరన్న హుండీ ఆదాయం రూ.1.15 కోట్లు

ప్రజాశక్తి -కౌతాళం

శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి నుండి ఆదాయం రూ.1,15,61,077 వచ్చిందని దేవాలయ డిప్యూటీ కమిషనర్ విజయ రాజు తెలిపారు. మంగళవారం స్వామివారి హుండీ డార్మెటరీ హాల్లో లెక్కించామన్నారు. దీనితోపాటు అన్నదానం హుండీ ద్వారా రూ.5,13,950 నగదును భక్తులు సమర్పించుకున్నారన్నారు. బంగారం 45 గ్రాముల 200 మిల్లీగ్రాములు, వెండి 19కేజీల 750 గ్రాములు భక్తులు స్వామి వారికి సమర్పించారన్నారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్‌తో పాటు హుండీ పర్యవేక్షణ అధికారి ఎస్.వెంకటేష్, ఇన్‌స్పెక్టర్ ఆదోని, దేవస్థాన పర్యవేక్షకులు, అర్చకులు , ఇతర సిబ్బంది, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఉరుకుంద సిబ్బంది, కౌతాళం పోలీస్ శాఖ సిబ్బంది , శ్రీ భ్రమరాంబ సేవాసమితి ఆదోని వారు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ రద్దు చేయలేదు

ప్రజాశక్తి - ఆదోని



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డును పూర్తిగా రద్దు చేసిందని ప్రతిపక్షాలు మిడిమిడి జ్ఞానంతో పుకార్లు చేయడం మానుకోవాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కులమతాలకు అతీతంగా పరిపాలించి రాష్ట్రాన్ని అభివద్ధి చేయడంలో చంద్రబాబుకు నాలుగున్నర దశాబ్దల అనుభవం ఉందన్నారు. అలాంటి నాయకుని పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందటం తథ్యం అని ప్రతి వర్గమూ నమ్ముతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేసింది వైకాపా ప్రభుత్వంలో ఏర్పాటు అయినా వక్ఫ్ బోర్డ్ కమిటీని మాత్రమే అని తెలిపారు. వక్ఫ్ బోర్డు సంస్థను కాదని విమర్శకులు గ్రహించాలన్నారు.

భక్తుల సౌకర్యాల కోసం సహకరించాలి

ప్రజాశక్తి- కౌతాళం

శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యాల కోసం అందరూ సహకరించాలని డిప్యూటీ కమిషనర్ విజయరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేవాలయానికి సంబంధించిన వసతి గృహాలలో కొంతమంది సిబ్బంది ఉంటున్నారని, అలాంటివారికి నోటీసులు కూడా జారీ చేశామన్నారు. ఈనెల పదవ తేదీ లోగా ఖాళీ చేయాలని ఆదేశించామన్నారు.

వికలాంగుల ఆత్మ స్థైర్యం ప్రశంసనీయం

-ఏ సమస్య ఉన్నా అండగా ఉంటా
- టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్న విభిన్న ప్రతిభావంతుల ఆత్మ స్థైర్యం ప్రశంసనీయమని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సెక్రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన వారి గురించి ప్రస్తావించారు. వికలాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని అధికారంలోకి రాగానే 3 వేలు ఉన్న పింఛన్లను 6 వేలకు పెంచారన్నారు. గ్రామాల్లో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు వికలాంగుల తరుపున ఆయన్ను శాలువలతో పూలమాలలు వేసి సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు అయ్యేలా చూడాలని విభిన్న ప్రతిభావంతుడు సిఆర్పి బంగారయ్య తన దృష్టికి తెచ్చిన అంశాలపై వ్రాత పూర్వకంగా ఇవ్వాలని వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కలెక్టర్ దృష్టికి తీసికెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి బిడ్డగా ఉంటూ సేవలు అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఆయన ఖర్చుతో వారి కోసం ఏర్పాటు చేసిన భోజనాన్ని రాఘవేంద్ర రెడ్డి వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్ నాయక్, ఎంఇఒ మోహినుద్దీన్, హెచ్ఎం హంపయ్య, పిడి బసవరాజు, పిఇటి నరసింహ రాజు, సిపిఎం మండల కార్యదర్శి జయరాజు, మంత్రాలయం మండల నాయకులు అశోక్ రెడ్డి, పట్టణ ఇంచార్జీ వరదరాజులు రాఘవేంద్ర ఎంపిటిసి వెంకటేశులు, డీసీ తిమ్మప్ప, శివ, మేకల నరసింహులు కలుదేవకుంట మాజీ ఎంపీటీసీ రాఘన్న చెట్నిహల్లి చేపల నాగేష్ మల్లేష్ టిడిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: ఈరోజు తుగ్గలి సీక్రెడ్ ఆఫీస్‌లో తుగ్గలి మండల వెన్నెల వికలాంగుల మండల సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇఒఆర్‌డి శ్రీహరి, తుగ్గలి బ్యాంక్ మేనేజర్ లతా ,ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ హేమ సుందర్, వెలుగు సిసి అంజనేయులు, కానిస్టేబుల్ శ్రీనివాసులు సీక్రెడ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మద్దికేర: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవిత సెంటర్‌లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఇఒ రంగ స్వామి, గోపాల్ మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం విశ్వనాథ్, ఐ ఇఆర్ టి ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, మాధవిలత , ఫిజియోథెరపీ బాబయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సి బెళగల్ : విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం సి బెళగల్ లోని భవిత కేంద్రంలో నిర్వహించిన ప్రతిభావంతుల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వికలాంగులకు బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 31 వేల 69 మంది వికలాంగులున్నారని రూ.18 కోట్ల 96 లక్షలు పెంచన్ అందిస్తుందన్నారు. వికలాంగుల తల్లిదండ్రులు, ఆయా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రాలయం టిడిపి ఇన్‌ఛార్జి రాఘవేంద్రరెడ్డి

ఆదోని: అవయవాల లోపం ఉన్న వారిపట్ల ప్రతి ఒక్కరు ఆదరణ, ప్రేమ కలిగి ఉండాలని మండల విద్యాధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా తిరుమల నగర్ భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎంఇఒ మాట్లాడుతూ వికలాంగుల పిల్లలను ప్రేమించాలని వారి శ్రేయోభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం నిర్మలమ్మ, విజయలక్ష్మి, భవిత టీచర్లు ఎం శాంత కుమార్, మౌనిక పాల్గొన్నారు.

గోనెగండ్ల : గోనెగండ్ల భవిత పాఠశాలలో మంగళవారం రోజు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని సహిత విద్యా ఉపాధ్యాయురాలు అనురాధ, నారాయణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిఐ గంగాధర్, ఎంఈఓ నీలకంఠ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుమ్మల బాబు పాల్గొన్నారు. భవిత పాఠశాలలో ఉన్న 30 మంది విద్యార్థులకు వ్యాపారి ప్రసాద్ శెట్టి టిఫిన్ క్యారి బాక్స్‌లను అధికారుల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయించారు. అధికారులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించారు.



నందవరం : సమాజంలో ప్రజలందరూ వికలాంగుల పట్ల చిన్న చూపు, అవహేళన చేయకుండా వారితో స్నేహపూర్వకంగా సమభావముతో మెలగాలని ఎంఈఓ సుదర్శన్ రెడ్డి తెలిపారు. నందవరం స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల పాఠశాల(నాన్ భవిత కేంద్రం) ఉపాధ్యా యులు వెంకటసుబ్బయ్య అధ్యక్షతన ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిఆర్ఎంటి ఉరుకుంద, దివ్యాంగుల పాఠశాల ఉపాధ్యా యులు వెంకటసుబ్బయ్య, ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.